నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

శనివారం 4 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 4, 2023

MEDAK

పేజీలు : 12
PAGES



సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డిపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తన్నీరు హరీశ్‌రావు

## కాంగ్రెస్‌కు ఓట్లేసి కష్టాలు తెచ్చుకోవద్దు

- చింతా ప్రభాకర్ కృషితోనే సంగారెడ్డికి మెడికల్ కళాశాల
- మాయమాటలతో ఓట్లు దండుకునే నైజం కాంగ్రెస్‌ది
- జగ్గారెడ్డికి గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైంది..
- రూ.400లకే ఇంటింటికీ గ్యాస్ సిలిండర్
- మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేయాలి
- సంగారెడ్డిలో మంత్రి హరీశ్‌రావు

మధ్య పేజీల్లో..

**బీఆర్ఎస్ కార్యకర్తలు కదన సింహాల్లా కదిలిరావాలి**

- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు
- పోతిరెడ్డిపల్లిలో సంగారెడ్డి నియోజకవర్గ స్థాయి సమావేశం



రామాయపల్లిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బోనం ఎత్తుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

## మీ ఆడబిడ్డను.. ఆశీర్వదించండి

**అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి**

8

- చేతివృత్తుల వారికి చేయూత
- 60 ఏండ్లలో కాంగ్రెస్ రైతులకు ఏం చేసింది?
- రైతుబంధును అడ్డుకుంటున్న కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలి
- మెదక్ ప్రజలకు మైనంపల్లి ఏం చేశారు?
- మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి
- బీఆర్ఎస్ ప్రచారానికి చిన్నశంకరంపేట మండలంలో బ్రహ్మరథం

మూడు గంటల కరెంట్ ఇస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తారో.. 24 గంటల కరెంట్ ఇస్తున్న బీఆర్ఎస్‌కు ఓటేస్తారో ఆలోచించాలని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మైనంపల్లి మెదక్ నియోజకవర్గ ప్రజలకు ఏం చేశారని ప్రశ్నించారు. శుక్రవారం చిన్నశంకరంపేట మండలంలోని ఖాజాపూర్ గిరిజన తండా, రామాయపల్లి, ఖాజాపూర్, కుమ్మరిపల్లి, శాలిపేట, చెన్నాయపల్లి, వెంకటరావుపల్లి, మడూర్ గ్రామాల్లో పద్మాదేవేందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డప్పుచప్పుళ్లు, బోనాలు, మంగళహారతులతో బొట్టు పెట్టి పటాకులు కాలుస్తూ గ్రామగ్రామాన పద్మక్క ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. రామాయపల్లిలో గొల్లకుర్మలు గొంగడి కప్పి, గొర్రె పిల్లను బహూకరించారు. ఖాజాపూర్ గిరిజన తండాలో గిరిజన మహిళలతో నృత్యం చేశారు. – చిన్నశంకరంపేట, నవంబర్ 3



హరిచంద్‌తండాలో గిరిజనులతో కలిసి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి

## బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ పక్కా

**సునీతాలక్ష్మారెడ్డికి భారీ మెజార్టీ అందించాలి**

- నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి
- పనిచేసే బీఆర్ఎస్‌కే ప్రజలు ఆశీర్వదించాలి
- బీఆర్ఎస్ నర్సాపూర్ నియోజకవర్గ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి
- కౌడిపల్లి మండలంలోని పలు గ్రామాల్లో జోరుగా ప్రచారం

8

రాష్ట్రంలో మరోమారు సీఎం కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పని చేసి ఎన్నో సంక్షేమ పథకాలు అందించి, ప్రజల మెప్పు పొందారని, బీఆర్ఎస్ హ్యాట్రిక్ పక్కా అని నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం కౌడిపల్లి మండలంలోని తునికి, హరిచంద్‌తండా, దేవులతండా, ముట్రాజ్‌పల్లి, అర్జున్‌తండా, రాజిపేట, వెంకటాపూర్, జాజితండా, కుషన్‌గడ్డతండా, తిమ్మాపూర్, వెంకట్‌రావుపేట, రాయిలాపూర్, నాగ్‌సానిపల్లి గ్రామాల్లో వారు ప్రచారం చేశారు. –కౌడిపల్లి, నవంబర్

- ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, వీఎస్‌టీ, వీవీటీ టీమ్‌లు కలిసి పనిచేయాలి
- మెదక్ నియోజకవర్గ వ్యయ పరిశీలకుడు సంజయ్‌కుమార్ (ఐఆర్ఎస్)

2

## ప్రజాస్వామ్యంలో ఎన్నికల పాత్ర ముఖ్యం



మాట్లాడుతున్న మెదక్ నియోజకవర్గ వ్యయ పరిశీలకుడు సంజయ్‌కుమార్, కలెక్టర్ రాజర్షి షా

## తొలి రోజు నిల్

**నామినేషన్ల స్వీకరణ ప్రారంభం**

- మెదక్ జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో దాఖలు కాని నామినేషన్లు
- ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు
- ఈనెల 10వ తేదీ వరకు స్వీకరణ
- 13న పరిశీలన.. 15న ఉపసంహరణ

3

## మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే..

- ఇంటింటికీ సంక్షేమ పథకం అందజేస్తున్నాం
- టికెట్లు అమ్ముకుంటున్న రేవంత్‌రెడ్డి
- మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్

3

## నేడు హోంశాఖ మంత్రి రాక

- ముస్లిం మైనార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొననున్న మంత్రి
- జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మన్సూర్, మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమొద్దిన్

2